RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 45 | పేజీలు : 4 | ఆదివారం 16 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-




## ఇక అన్నీ పబ్లిక్

- ప్రభుత్వాల సెన్సార్‌షిప్‌పై ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం..
- కంటెంట్ తొలగింపుపై ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయనున్న ఎక్స్
- పారదర్శకత పెంచడంలో భాగంగానే ఈ నిర్ణయమన్న ఎలాన్ మస్క్
- ఏ ప్రభుత్వ ఏజెన్సీ అభ్యర్థించిందో యూజర్లు చూడగలరు

## పట్టణాభివృద్ధికి ప్రభుత్వం భారీ

# ప్రణాళికలు

- రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేంద్రానికి ప్రతిపాదన
- కేంద్రం పరిశీలనలో రెండో విడత 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' ప్రాజెక్టులు
- రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేంద్రానికి ప్రతిపాదన
- నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూడీఎఫ్) రెండో విడత కింద ఏకంగా రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో తాగునీరు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థలు, పార్కింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేలా ప్రాజెక్టులు రూపొందించారు. పట్టణాల అభివృద్ధికి కేంద్రం ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రెండో విడతలో భాగంగా రూ.5,940 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖకు పంపింది. ఇప్పటికే ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. డీపీఆర్‌లు సిద్ధం చేసిన తర్వాత మరోసారి కేంద్రంతో సమావేశం నిర్వహించనున్నారు. వాటా నిధుల కోసం హడ్కో రుణం: విజయవాడ, నెల్లూరు, గుంటూరు, రాజమహేంద్రవరంతోపాటు మరో 59 పురపాలక సంఘాల్లో రెండో విడతలో ప్రతిపాదించిన ప్రాజెక్టులకు సమకూర్చాల్సిన వాటా నిధుల కోసం ప్రభుత్వం - మిగతా3లో

## తండ్రీకుమారులు రాష్ట్రానికి పట్టిన

# శనీశ్వరులు

- సొంత చెల్లికే న్యాయం చేయలేని వారు..
- 2 కోట్ల మంది ఆడబిడ్డలకు చేస్తారా?
- వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని
- "ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే పాదయాత్ర మొదలు పెట్టాం
- పోరాటానికి, పౌరుషానికి మారుపేరైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని పాదయాత్ర చేపట్టాం
- ప్రజల సమస్యలు తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చాం.



**ములుగు**

మేడారంలో వనదేవతలను బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లాలో సీఎం పర్యటించారు. తొలుత మేడారంలో పర్యటించిన సీఎం.. వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ములుగు చేరుకుని గట్టమ్మ దేవాలయం వద్ద హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. ములుగు జిల్లాలో రూ.868 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. "ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే పాదయాత్ర మొదలు పెట్టాం. పోరాటానికి, పౌరుషానికి మారుపేరైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని పాదయాత్ర చేపట్టాం. ప్రజల సమస్యలు తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చాం. మీ ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చాం. మల్లూరు నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తాం. జంపన్న వాగును కూడా నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తాం. ములుగు ప్రాంత అభివృద్ధికి - మిగతా3లో


## చిత్తూరు జాతి ఆవులతో ప్రత్యేక అనుబంధం..

- అధికారిక నివాసంలో నెమళ్లు, ఆవులకు ఆహారం తినిపిస్తున్న దృశ్యాలు
- స్వాతంత్ర్య దినోత్సవం రోజు తాను త్వరగా వెళ్తున్నానని అవి గ్రహించాయన్న ప్రధాని
- ప్రధాని వద్ద ఉన్న వాటిలో చిత్తూరు జిల్లాకు చెందిన సూక్ష్మ జాతి ఆవులు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రధాని మోదీ వ్యక్తిగత వీడియో



## హిందువులపై పాక్ అధ్యక్షుడు జర్దారీ వ్యాఖ్యలు..

- పాత పేరుతో చురక అంటించిన జావేద్ అక్తర్
- పాక్‌లో హిందువులను భరిస్తున్నామన్న అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ
- జర్దారీ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన రచయిత జావేద్ అక్తర్
- 'మిస్టర్ 10%' అంటూ జర్దారీ అవినీతిని గుర్తుచేస్తూ విమర్శ
- 10 శాతం కన్నా తక్కువ ఉన్నవాటిని మీరు పట్టించుకోరంటూ సెటైర్
- గతంలోనూ పాకిస్థాన్‌పై పలుమార్లు విమర్శలు చేసిన జావేద్ అక్తర్



# భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెడీ

- ఈ అర్ధరాత్రి నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వాణిజ్య సేవలు ప్రారంభం
- విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేత
- తొలి రోజు హైదరాబాద్, ఢిల్లీ సహా పలు నగరాలకు 31 విమాన సర్వీసులు
- రికార్డు సమయంలో పూర్తయిన ఈ ప్రాజెక్టును ఆగస్టు 1న ప్రధాని మోదీ ప్రారంభించారు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్నాయి. దీనితో పాటు, విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లోని (ఐఎన్ఎస్ డేగా) సివిల్ ఎన్‌క్లేవ్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి భోగాపురం విమానాశ్రయం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని విమానయాన సంస్థలు తమ సేవలను విశాఖపట్నం నుంచి భోగాపురానికి మార్చాయి. తొలిరోజే హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, తిరుపతి వంటి నగరాలకు 31 సర్వీసులు నడపడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాత విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న 'ఘ్ఙ' ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ కోడ్‌ను కూడా భోగాపురం విమానాశ్రయానికి బదిలీ చేశారు. అయితే, జాతీయ అత్యవసర పరిస్థితులు, భారత వైమానిక దళం, ఇతర రక్షణ దళాలు, పోలీసు, ప్రభుత్వ ప్రత్యేక వీఐపీ విమానాల రాకపోకలకు మాత్రం విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను వినియోగించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న - మిగతా3లో

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు

నవ దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరు

వేడుకకు హాజరైన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు





## చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం..

- రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్
- చంద్రగిరి సమీపంలో ఏనుగుల సంచారంతో ప్రజలు ఆందోళన
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం
- డ్రోన్లతో నిఘా, రాత్రి పూట గస్తీ పెంచాలని కీలక సూచనలు
- పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందిస్తామని హామీ
- పరిస్థితిని బట్టి హనుమాన్ బృందాలను మోహరించాలని ఆదేశం

# కల్తీకి చెక్..

- తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు..
- ఒకే గొడుగు కిందకు ఆహార, ఔషధ శాఖలు
- ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- 'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు
- నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం
- ఆహార, ఔషధాల కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యం
- నియంత్రణ వ్యవస్థల ఆధునికీకరణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్**

తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ కొత్త సంస్థకు 'టీజీ సేఫ్' - మిగతా3లో

ఆదివారం 16 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## మేడి కుర్తి కి... స్టేట్ కమిటీలో కుర్చీ.

**హిందూపురం బిజెపి నేత మేడికుర్తి హరి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక.**



**హిందూపురం ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేడికుర్తి హరి పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీ లో స్థానం కేటాయించినట్లు నూతనంగా బిజెపిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన మేడి కుర్తీ హరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా 1990 నుండి సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ బిజెపి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో నిర్వహించిన రామ రథయాత్ర, కరసేవ కార్యక్రమములో పాల్గొని దాదాపు 25 రోజులు పాటు వారణాశి కేంద్ర కారాగారంలో గడిపి, 1991-92 లలో దేశ ఐక్యతకు, ఉగ్రవాద, వేర్పాటువాద ఉద్యమాలకు వ్యతిరేకంగా బిజెపి నిర్వహించి ఏక్తా యాత్ర లో జమ్మూ వరకు వెళ్లి యాత్రలో పాల్గొనడం జరిగింది. అప్పటి నుండి అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ 2001 నుండి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ సంస్థాగత నిర్మాణానికి నా వంతు బాధ్యతలు నిర్వహిస్తూ 2012 నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ప్రత్యేక ఆహ్వానితులు) గా, రాష్ట్రీయ మహా సంపర్క్ అభియాన్ రాష్ట్ర సభ్యులుగా, ధర్మవరం, మడకశిర, కదిరి, పెనుకొండ అసెంబ్లీల ఇంచార్జ్ గా, వివిధ మండలాల ఇంచార్జ్ గా, హిందూపురం పోలింగ్ బూత్ పార్లమెంట్ కన్వీనర్ గా మొదలగు అనేక బాధ్యతలు నిర్వహించి పార్టీకి సేవలందిస్తున్న నాకు ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందులకు రాష్ట్ర పార్టీకి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, సంఘటనా మంత్రి శ్రీ మధుకర్ కి, మంత్రి శ్రీ వై. సత్యకుమార్ కి, కదిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం. ఎస్. పార్థ సారథి కి, బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, క్విక్ పూర్వ నేషనల్ వైస్ చైర్మన్ శ్రీ చంద్రమౌళి కి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుడిసె దేవానంద్ కి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు కి, శ్రీ సత్య సాయి జిల్లా బాధ్యులు కునిగిరి నీలకంఠ కి, శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ గోరంట్ల మోహన్ శేఖర్కి, బిజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిట్టా వంశీ కి, శ్రీ సత్య సాయి జిల్లా పార్టీకి మరియు ఇందుకు సహకరించిన, నాకు వెన్నుదన్నుగా ఉండి నడిపిస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సహచరులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ బాధ్యతను నాకు అప్పగించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ విస్తరణకు, బలోపేతానికి నిరంతరం మరింత అంకితభావంతో కృషి చేస్తానని మేడీ కుర్తి హారి తెలిపారు.

## ఆలయ పూజల్లో అలిమినేని..!!

**....గణపతి, ఆంజనేయస్వామి, మారెమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేనిలి**

**అనంతపురం ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.**





అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం యనకల్లు గ్రామంలో జరుగుతున్న గణపతి, శ్రీ ఆంజనేయ స్వామి, మారెమ్మ, నాగసహిత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ నాయకులు, పెరవలి పారా విశ్వనాథ్ గారికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకగా అనంతరం ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని ఆంజనేయుడికి, గణపతి, మారెమ్మలకు, ధ్వజస్థంభం, కళషాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.. గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి, నాయకులకు సన్మానం చేయడం జరిగింది..

# బీసీల్లో చిచ్చుకు కుట్ర..!!

**గౌతు లచ్చన్న స్ఫూర్తితో కూటమి పాలనలి**

**మంత్రులు సవిత, అనగాని, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథిమ్**

**బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ గుర్తింపు టీడీపీతోనే.**

**బీసీలను అన్నింటా ముందంజలో నిలపెట్టడమే చంద్రబాబు లక్ష్యం.**

**గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం : మంత్రి సవిత.**

**సంక్షేమ పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందేది కూడా బీసీలే.**

**జగన్ హయాంలో ఎందరో బీసీలు హత్యలకు గురయ్యారు : మంత్రి అనగాని.**

**వెనుబడిన వర్గాల ఉన్నతికి గౌతు లచ్చన్న ఉద్యమాలు.**

**తప్పుడు కేసులతో బీసీలను వేధించిన జగన్ : మంత్రి కొల్లు.**

**బీసీ యువతకు అండగా నిలుస్తున్న చంద్రబాబు.**

**బీసీల్లో చిచ్చుకు కుట్రలు : మంత్రి పార్థసారథి.**

**విజయవాడలో ఘనంగా గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం.**

**125 మంది విద్యార్థులకు రూ.25 లక్షల నగదు పురస్కారాలు**









**పుట్టపర్తి డెస్క్ ఆగస్టు 16 (విజయవాడ) సీమ వార్త సాయంత్రం.**

సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్నింటా ముందంజలో నిలబెట్టేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తెలిపారు. గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. బీసీలను జగన్ వేధిస్తే, సీఎం చంద్రబాబు అక్కున చేర్చుకున్నారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తొలుత గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మంత్రులు ప్రసంగించారు. గౌతు లచ్చన్న 117వ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి సవిత తెలిపారు. 1909 ఆగస్టు 16న గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువా గ్రామంలో సామాన్య గౌడు కుటుంబంలో జన్మించారన్నారు. తన 21వ ఏటనే గాంధీజీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఆ ఉద్యమంలో గౌతు లచ్చన్న వెన్నుచూపని పోరాటం చేశారని, జైలు శిక్షలు సైతం అనుభవించిన యోధుడని కొనియాడారు. అణగారిన వర్గాలు, బీసీలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం తుది శ్వాస విడిచిపెట్టే వరకూ పోరాటం చేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా బీసీలు, రైతులు, శ్రామికుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు..

గౌతు లచ్చన్న ఆశయాల సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీల అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించారన్నారు. బీసీలకు టీడీపీ ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తున్నాయన్నారు. విద్యతోనే బీసీలు అభివృద్ధి చెందుతారని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని అన్నారు. అందుకే, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గౌతు లచ్చన్న జయంతిని జరగకుండా జగన్ తన హయాంలో అడ్డంకులు సృష్టించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా గతేడాది జీవో జారీ చేశామన్నారు. గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తి, ప్రజా సేవ, దేశభక్తి నేటి తరం యువతకు ఎంతో ఆదర్శమన్నారు. దేశానికి, వెనుబడిన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న చేసిన సేవలు భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. మద్యం షాపుల్లో గీత కార్మికులకు పది శాతం రిజర్వేషన్లు కల్పించి వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బీసీలేనని మంత్రి సవిత తెలిపారు.

జగన్ హయాంలో బీసీల హత్యలు : మంత్రి అనగాని

బీసీల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం గౌతు లచ్చన్న ఎన్నో ఉద్యమాలు చేశారని మంత్రి అనగాని - మిగతా 3లో

## నాలుగు సార్లు నన్ను గెలిపించారు..

# మీకు ఏం ఇచ్చినా తక్కువే..!!

**నా నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలే నాకు తొలి ప్రాధాన్యం**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**52మందికి రూ.54.39లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**ఇంటింటికీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచన**

**అనంతపురం ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.**



నాలుగు సార్లు నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా చేసిన.. ప్రజలకు, కార్యకర్తలకు ఏం ఇచ్చినా తక్కువేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52మందికి రూ. 54. 39లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రెండేళ్లలో 1430 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 11 కోట్ల రూపాయలు అందజేసినట్టు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున సాయం అందలేదన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న వారికి ఇది ఎంతగానో ఊరటనిస్తోందన్నారు. నా వద్దకు ఎవరైనా సరే ఈ సాయం కోసం వస్తే కాదనకుండా ముఖ్యమంత్రి వద్దకు ఫైల్ తీసుకెళ్తున్నానని చెప్పారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయడమే కాకుండా.. ఇలా వ్యక్తిగతంగా కూడా సాయం చేయడం నా బాధ్యత అన్నారు. ఏ కార్యకర్త, నాయకుడికైనా సరే ఏ కష్టం వచ్చినా నేను ఉంటానన్నారు...

**ఇంటింటికీ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సునీత పార్టీ నాయకులకు ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న డోర్ టూ డోర్ కార్యక్రమం, సర్ ప్రక్రియ మీద సమీక్ష నిర్వహించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో 100 ఇళ్ల కంటే తక్కువ తిరిగిన బూత్ ల గురించి, ఇప్పటి వరకు 50శాతం లోపు ఉన్న వాటి గురించి ప్రధానంగా ప్రస్తావించారు. కార్యక్రమం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నా.. ఎందుకు ఇంత నెమ్మది సాగుతోందని ఆరా తీశారు. పార్టీ ఏదైనా నిర్దేశించినప్పుడు దానిని కచ్చితంగా చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా అందజేసిన నోటీసులను పరిశీలించి వివరణ ఇవ్వాలని, ఓటరు జాబితాలో తప్పులు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎవరైనా ఓట్లు కోల్పోయి ఉన్నా... లేదా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలని ఆదేశించారు.

## నిశ్చితార్థ వేడుకలో.... రాజకీయ రగడ..!!









**తాజా మాజీ మంత్రుల ముందే టిడిపి-వైసిపి ఘర్షణ**

**వైసీపీ నాయకుని వాహనం ధ్వంసం**

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం**

**తాడిపత్రి, ఆగస్టు 16 - సీమా వార్త సాయంత్రం:**

తాడిపత్రి పట్టణం కడప రోడ్డులోని ఎస్.ఆర్.టి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన నిశ్చితార్థ వేడుక రాజకీయ ఘర్షణతో కలకలం రేపింది.

వేడుకకు టిడిపి, వైసిపి వర్గీయులు ఒకేసారి హాజరుకావడంతో సీటింగ్ విషయంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

ఈ ఘర్షణ సమయంలో రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి వేడుకలో ఉన్నారు. తాజా, మాజీ మంత్రుల సమక్షంలోనే ఇరువర్గాలు ఘర్షణకు దిగడంతో హాల్ లో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది.

కావేటి సముద్రం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు హనుమంత్ రెడ్డి వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేత, దౌల్తాబాద్ ఇన్చార్జి మిద్దె శ్రీరామ్ రెడ్డి అనుచరుడైన హనుమంత్ రెడ్డిపై ఈ దాడి జరిగింది.

సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని లాఠీచార్జి లేకుండానే ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వైసిపి నాయకులైన హనుమంత్ రెడ్డి, కంది గోపుల మురళీమోహన్ రెడ్డి, రాఘవరెడ్డిలను పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ వాహనాల్లో సురక్షితంగా తరలించారు.

శ్రీరామ్ రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ, తాడిపత్రి నియోజకవర్గం కావేటి సముద్రం ఆయన సొంత గ్రామం కావడంతో స్థానికంగా ఆయన అనుచరులు వైసిపిలో ఉన్నారు.

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ నారాయణరెడ్డి హెచ్చరించారు.

తాడిపత్రి నియోజకవర్గంలో గత కొంతకాలంగా టిడిపి, వైసిపి వర్గాల మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఘటన తర్వాత తాడిపత్రి పట్టణంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

### నేను కోర్టు ద్వారానే భూమి కొనుగోలు చేశాను, నా దగ్గర అసలు పత్రాలు ఉన్నాయి

# ముండ్లూరు కుశాల్ చరకుంట భూ వివాదంలో మరో ట్విస్ట్



**బళ్లారి, ఆగస్టు16 సీమవార్త: సాయంత్రం.** సంజీవరాయన కోట గ్రామ పంచాయతీ పరిధిలోని చరకుంట గ్రామంలోని సర్వే నంబర్ 46 భూ వివాదానికి సంబంధించి రైతు హనుమంతప్ప చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ముండ్లూరు కుశాల్ పేర్కొన్నారు. నగరంలోని 'పత్రికా భవన్'లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "నేను ఆ భూమిని కోర్టు ద్వారా కొనుగోలు చేశాను. భూమి కొనుగోలు మరియు యాజమాన్యానికి సంబంధించిన అసలు పత్రాలు నా దగ్గర ఉన్నాయి" అని స్పష్టం చేశారు. ఈ భూ వ్యవహారంలో హనుమంతప్ప అదనంగా రూ. 10 లక్షలు డిమాండ్ చేశారని కుశాల్ ఆరోపించారు. తనపై చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, భూమి యాజమాన్యం విషయంలో ఆరోపణలు-ప్రతి-ఆరోపణలు కాకుండా పత్రాలను పరిశీలిస్తే వాస్తవం బయటపడుతుందని ఆయన అన్నారు. రెవెన్యూ రికార్డులు, క్యాడస్ట్రల్ రికార్డులు, అమ్మకపు పత్రాలు (సేల్ డీడ్స్), కోర్టు ఉత్తర్వులను పరిశీలించడం ద్వారా భూమి యాజమాన్య హక్కులను స్పష్టం చేయవచ్చు. 1983లో ప్రభుత్వం పేద రైతులకు భూమిని పంపిణీ చేసిందని, ఆ తర్వాత క్యాడస్ట్రల్ రికార్డులలో మార్పులు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి కూడా అసలు పత్రాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కేవలం మాటల ఆధారంగా భూమి యాజమాన్యాన్ని నిర్ధారించలేము. నా దగ్గర ఉన్న అసలు పత్రాలను అధికారులు, కోర్టు ముందు ఉంచడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అన్ని పత్రాలను పరిశీలించి వాస్తవాన్ని వెల్లడించనివ్వండి" అని కుశాల్ అన్నారు. హనుమంతప్ప విలేకరుల సమావేశాల ద్వారా తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించిన ఆయన, రెవెన్యూ శాఖ మరియు సంబంధిత అధికారులు ఇరుపక్షాల పత్రాలను పరిశీలించి వాస్తవాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో, హనుమంతప్ప ఒక 'నకిలీ వ్యక్తి' అని కుశాల్ ఆరోపించారు మరియు అవసరమైతే తన వాదనకు సంబంధించిన పత్రాలను అధికారులు మరియు కోర్టు ముందు సమర్పిస్తానని చెప్పారు. భూమి విషయంలో ఏదైనా అక్రమ జోక్యం లేదా పంట నష్టం జరిగితే చట్టపరమైన ఫిర్యాదు చేసి విచారణ జరపవచ్చు. అలాగే, నిరాధారమైన ఆరోపణలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంలో గోపి, భాషా, పాపా మరియు ఆలం భాషా పాల్గొన్నారు.

## అంగనవాడి విద్య భవిష్యత్తు విద్యకు బునాది.



**పావగడ. ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** పావగడ: అంగనవాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తు విద్యకు బునాది, మరియు పాఠశాల పూర్వ విద్యకు ప్రముఖమైన కేంద్రం అని ఎమ్మెల్యే హెచ్. వి వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని శిరా రోడ్డు మరియు శాంతినగర్ లోని నూతన అంగనవాడి కేంద్రాలను ఆదివారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే ముందు పిల్లలకు బునాది విద్య అందించాలని. అంగనవాడిలో పిల్లలకు అందించే పోషకాహారం మరియు రోజువారీ ఆహారపు పట్టికను అంగనవాడి టీచర్ల నుండి విని తెలుసుకున్నారు. శిశు అభివృద్ధియోజనాధికారి సునిత మాట్లాడుతూ సి ఎస్ఆర్ నిధిలో శిరా రోడ్డు మరియు ముత్యాలమ్మన గుడి వీధి అంగనవాడి కేంద్రాలు స్థాపించబడ్డాయని , కె ఆర్ ఐ డి ఎల్ సంస్థ నుండి శాంతినగరంలో అంగనవాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్ ప్రారంభించారని ఆమె తెలిపారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటల ద్వారా అక్షరాలు, సంఖ్య మరియు ప్రాథమిక అభ్యాస పరిచయం చేసి పిల్లలు సర్వాంగీణ వృద్ధికి అంగనవాడీ కేంద్రాలు శ్రమిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ పురసభ సభ్యులు రామాంజనేయులు, రాజేష్, కల్పవృక్ష రవి, ఇమ్రాన్ ఖాన్ గోర్తి నాగర్, శిశు అభివృద్ధి యోజనాధికారుల కార్యాలయ సిబ్బంది విజయలక్ష్మి అంగనవాడీ కార్యకర్త రత్నమ్మ శామల భూ లక్ష్మి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# స్నేహ పూర్వక టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్.





**నంబులపూలకుంట,కదిరి: ఆగస్టు 16 (సీమవార్త): సాయంత్రం.** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సిమ్స్ మరియు ఎన్ వై పి ఎస్ ఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్నేహపూర్వక టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆరవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఎన్ వై పిఎస్ యన్ వ్యవస్థాపక చైర్మన్, సిమ్స్ హాస్పిటల్ ఎండీ నిసార్ యాసిన్ ఖాన్ సౌజన్యంతో ఈ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయుల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నాయి. ఆరవ రోజు జరిగిన మ్యాచ్‌లలో పలువురు క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందుకున్నారు. మొదటి మ్యాచ్‌లో నంబులపులకుంట-2 జట్టుపై గాండ్లపెంట జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య సూర్యశేఖర్ నాయుడు అందజేశారు. రెండో మ్యాచ్‌లో ఒడిసి జట్టుపై కదిరి-2 జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన శివప్రసాద్ కు కుంచెపు శ్రీనివాసులు ట్రోఫీ అందించారు. మూడో మ్యాచ్‌లో నల్లచెరువు జట్టుపై ముదిగుబ్బ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన నౌషాద్కు ఆజం బాషా ట్రోఫీ అందజేశారు. నాల్గవ మ్యాచ్‌లో నల్లమాడ జట్టుపై రొద్దం జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నరేష్, జినేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులకు ఎంపికయ్యారు. వారికి వసీం యాసిన్ ట్రోఫీలు అందించారు. ఐదవ మ్యాచ్‌లో గోరంట్ల జట్టుపై తలపుల జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన టోపీ వలికి యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి ట్రోఫీ అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులలో స్నేహభావం, ఐక్యత, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు రుద్రం రెడ్డి, అశ్వర్థ, రబ్బాని, మనోహర్, నాగరాజుతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు ఏపీ పీఎఫ్ 1938 సురేంద్ర, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్, వైయస్సార్ టీఎఫ్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయులు మ్యాచ్‌లను వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న ఈ స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్‌కు మంచి స్పందన లభిస్తుండటంతో నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## సవితమ్మ సలవతో...

## రూ, 5 లకే కడుపు నిండా భోజనం.

.....అన్న క్యాంటీన్ ను పరిశీలించిన వెంకటేశ్వరరావు.

.... సొంత ఖర్చులతో పేదల కడుపు నింపేందుకు క్యాంటీన్ ఏర్పాటు.

.... పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.



**గోరంట్ల ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మంత్రి సవితమ్మ సొంత ఖర్చులతో గోరంట్ల పట్టణ పేద ప్రజల ఆకలి తీర్చేందుకై నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ పనులు నిర్మాణ పనితీరు వంటి వాటిని ఆదివారం మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేగవంతంగా నాణ్యమైన పనులు పూర్తిచేసి త్వరలోనే గోరంట్లలో మొదటిసారిగా అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని ప్రభుత్వం మంజూరు చేసే అన్న క్యాంటీన్ మంజూరు అయ్యే వరకు సొంత ఖర్చులతో గోరంట్లలో పేదలకు 5 రూపాయల తో భోజనం అందిస్తామని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ దేవంగం శ్రీనివాసులు, రవీంద్ర నాయక్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, కురుబ మల్లికార్జున, గుమ్మయ్య గారి పల్లి హరి, వృషభ దేవుడు,ఉమర్ ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, నబి రసూల్, సుభహన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీపతి, వాల్మీకి సోము, డీల రమేష్, రోహిత్, గుమ్మయగారి పల్లి ప్రకాష్, డీలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 101 రోజుల బాబా భజనలకు నాంది.

సత్య సాయి బాబా శతజన్మ దినోత్సవ సందర్భంగా విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు ప్రారంభం.



**గోరంట్ల ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** శ్రీ సత్య సాయి బాబా శతజన్మ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నూట ఒక్కరోజుల నిరంతర పూజ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని సునీత విజయ్ కుమార్ దంపతుల నివాసంలో ఆదివారం మొదటిరోజు పూజ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పూజ కార్యక్రమాల్లో సత్య సాయి జిల్లా భజన మండలి కన్వీనర్ విజయలక్ష్మి హాజరై పూజల్లో పాల్గొన్నారు. సత్య సాయి సేవ సదన్ మండల అధ్యక్షులు సుబ్బరాయుడు తదితరులు పూజల్లో పాల్గొని సత్య సాయి కీర్తనలు భజనలు వంటి కార్యక్రమాలు చేస్తూ సత్య సాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బీసీల్లో చిచ్చుకు కుట్ర..!!

-మొదటిపేజీ తరువాయి







సత్యప్రసాద్ తెలిపారు. రైతుల కోసం మొట్టమొదటిసారి పాదయాత్ర చేసిన ఘనత కూడా ఆయనదేనన్నారు. శ్రీకాకుళం నుంచి చైన్నై వరకూ 1600ల కిలో మీటర్ల పాదయాత్ర చేశారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో లచ్చన్న పోరాటం ఆనాటి ఆంగ్లేయులకు కంటి మీద కునుకు లేకుండా చేసిందన్నారు. చివరికి ఆయనను కనిపిస్తే కాల్చివేతకు దేశాలిచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరవాత బీసీలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. జగన్ హయాంలో ఎందరో బీసీలు హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, బీసీలను అక్కున చేర్చుకున్నారు. బీసీలు విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు నమ్మకమన్నారు. అందుకనే, బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**బీసీలను వేధించిన జగన్ : కొల్లు రవీంద్ర**

గౌతు లచ్చన్న స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు అన్నింటా బీసీలకు పెద్ద పీట వేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాతినిథ్యం పెంచేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. బీసీల పతనాన్ని జగన్ కోరుకున్నారన్నారు. తప్పుడు కేసులు పెట్టి, తనతో సహా ఎందరో బీసీలను జైల్లో పెట్టారన్నారు. తనపై హత్య కేసు సైతం బనాయించారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు అన్నింటా బీసీలకు అండగా నిలుస్తున్నారన్నారు. బీసీల సంక్షేమం కోరుతూ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా బీసీ యువతకు అండగా నిలుస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు.

బీసీలు ఐక్యంగా ఉండాలి : మంత్రి పార్థసారథి

బీసీలు ఐక్యంగా ఉండాల్సిన అవశ్యకత ఎంతో ఉందని మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. బీసీల ఐక్యతను దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బీసీల పేరుతో కొందరు వైసీపీ నాయకులు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. తప్పులు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. బీసీ యువత తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయక తప్పదన్నారు. బీసీల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కేవలం పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందజేసి బీసీలను నిర్లక్ష్యం చేయకూడదని, వారిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనేదే ఆయన సిద్ధాంతమని తెలిపారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న కుటుంబాన్ని జగన్ అవమానానికి, వేధింపులకు గురి చేశాడని మండిపడ్డారు. తన తాత విలువలతో కూడిన రాజకీయాలు చేశారన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారన్నారు. నేడు జగన్ ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ఎవరో ఇచ్చే డిగ్రీ పట్టా కాదని, ప్రజలు మాత్రమే ఇచ్చేదాని విమర్శించారు.

**125 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

అనగాని సత్యప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన 125 మంది విద్యార్థులకు రూ.25 లక్షల నగదును పురస్కారాల రూపంలో అందజేశారు. టెన్త్, ఇంటర్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలు మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు, కుమార వర్మ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, బీసీ సంక్షేమ శాఖాధికారులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, కె.సత్తిబాబు, పేరేపి ఈశ్వర్, వై.రమణ, డైరెక్టర్లు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, గౌడ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయ సంఘం మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఆవుల వినయ్ కుమార్.



**ముదిగుబ్బ ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన ఆవుల వినయ్ కుమార్‌ను మహర్షి వాల్మీకి బోయ సంఘం ముదిగుబ్బ మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో ఆదివారం మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనుమ ప్రభాకర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ముదిగుబ్బ మండలం యూత్ వింగ్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బోయ సామాజిక వర్గం అభ్యున్నతికి, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వినయ్ కుమార్ పేర్కొన్నారు.

సీమ వార్త సాయంకాలం
ఆదివారం
16 ఆగస్టు 2026

# సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తే సస్పెన్షన్ ఆర్డర్స్ పంపడమేంటి?

## ఉపాధ్యాయ వర్గంలో చర్చనీయాంశం!

**పులివెందుల ఆగస్టు 16 (సీమ వార్త సాయంకాలం)** గత కొద్దిరోజుల నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కు టెట్ మినహాయించాలని అలాగే టెట్ పైన సవరణ బిల్లులు తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అలాగే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు వినతి పత్రాల ద్వారా వారి న్యాయబద్ధమైన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లిన సంఘటనలు పలు పత్రికల్లో అలాగే మీడియాలలో వచ్చిన కథనాలు అందరికీ తెలిసిన విషయమే. ఇదే ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల టెట్ పరీక్ష విషయంపై కేంద్ర విద్యా శాఖ మంత్రి కి తెలుపుటకు అలాగే పార్లమెంటులో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ పరీక్ష పై చట్ట సవరణ తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర విద్యాశాఖ మంత్రికి వినతి పత్రం ద్వారా సమస్యను వివరించాలని ఢిల్లీకి వెళ్లి ప్రయత్నించినందుకు సంఘ నాయకులకు సస్పెన్షన్ ఆర్డర్ పంపడం ఏంటి అని ఉపాధ్యాయుల మధ్య చర్చ వినిపిస్తున్నది. ఉపాధ్యాయ సంఘాలు తమ హక్కులైనా డి ఎ, ఐఆర్ , పి ఆర్ సి వాటి పైన సానుకూలంగా ఉపాధ్యాయ సంఘాల ద్వారా నిరసనలు తెలపడం జరిగిందన్నారు. ఎప్పుడు కూడా 2025 డీఎస్సీ నియమకాల్ల విషయంలో చర్చించిన సందర్భాలు వినలేదన్నారు. కొందరు రాజకీయ పార్టీల లబ్ది కోసం అధికారులను తప్పుదోవ పట్టించి సస్పెన్షన్ ఆర్డర్స్ ఇప్పించడం చాలా అన్యాయం అన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు ఎటువంటి విచారణ జరపకుండా ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వడం ప్రభుత్వాలకి మంచిది కాదని ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి వారిపై సస్పెన్షన్ ఆర్డర్స్ ను తొలగించాలని ఉపాధ్యాయుల మధ్య సంభాషణ వినపడుతున్నది. ఎంతో నమ్మకంతో ఉపాధ్యాయులకు మంచి చేస్తారన్న అభిప్రాయంతో గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఆర్డర్ రద్దుచేసి ప్రభుత్వం యొక్క నైతిక విలువలను కాపాడుకోవాలని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## గులాబీ మొక్కలు నాటిన ఎంపీడీఓ



**ఓబులదేవరచెరువు (ఆగస్టు16)సీమవార్త సాయంకాలం:** మై ఇండియా మై విజన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అధికారి శివ ప్రసాద్ రెడ్డి గులాబీ మొక్కలు నాటారు. మండలంలోని డబురు వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మై ఇండియా మై విజన్ కార్యక్రమం మండల పరిషత్ అధికారి,ఏపీఓ మంజుల లు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఫ్లోరికల్చర్ ప్రోగ్రాం కింద మంజూరు చేసిన 1000 గులాబీ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వి బి జి రామ్ జీ మై ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోనీ ఆంజనేయులు పొలంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ షేక్షావలి,టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీకర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి భాష, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఉత్తప్ప, దామోదర్ తోపాటు రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు

**ధర్మవరం రూరల్ ఆగస్టు 16 సీమవార్త సాయంకాలం :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, మహనీయ నాయకుడు, కవి, పార్లమెంటేరియన్ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ధర్మవరం పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీ అంబటి సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, భారతీయ జనతా పార్టీ ధర్మవరం పట్టణ అధ్యక్షులు శ్రీ జింకా చంద్రశేఖర్ అధ్యక్షతన వాజ్‌పేయి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో విలువలు, సిద్ధాంతాలు, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహోన్నత నాయకుడని కొనియాడారు. తన వాగ్ధాటి, పార్లమెంటరీ విలువలు, ప్రజాస్వామ్యంపై నమ్మకం, దేశం పట్ల అంకితభావంతో కోట్లాది మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.నేటి తరం రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు."దేశం ముందు -- పార్టీ తర్వాత, ప్రజాసేవే పరమావధి" అనే స్ఫూర్తితో వాజ్‌పేయి గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జింకా ప్రవీణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు చెన్న ఆదినారాయణ, పాల్తూరి నాగభూషణాచారి,, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి నబి రసూల్, బిజెపి జిల్లా నాయకురాలు పోరాళ్ల మహాలక్ష్మి,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి , బీరే విజయలక్ష్మి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మహేష్ ప్రజాపతి, ఓబీసీ పట్టణ






ప్రధాన కార్యదర్శి బండపల్లి రాజు, తట్టే శివరాం, పట్టణ పదాధికారులు, మధు, దేవరకొండ మురళి, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని అటల్ బిహారీ వాజ్‌పేయి గారికి ఘన నివాళులు అర్పించారు.

## ఉత్తమ తాసిల్దారుగా అవార్డు అందుకున్న బి హనుమంతు



**మడకశిర ఆగస్టు 16 సీమ వార్త సాయంకాలం :** నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండల రెగ్యులర్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బి హనుమంతు ఉత్తమ తాసిల్దార్ గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆర్డీవో నాగలక్ష్మి ప్రసన్న చేతుల మీదుగా బి హనుమంతు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు .ఈ సందర్భంగా ఆయన సేవలను అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించారు. అంతేకాకుండా అమరాపురం మండలానికి 2020 సంవత్సరంలో రెగ్యులర్ తాసిల్దార్ గ నిధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లడంతో అప్పటినుంచి ఇప్పటిదాకా రెగ్యులర్ తాసిల్దార్ లేకపోవడంతో మండలంలో రెవిన్యూ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు వచ్చిన ఇంచార్జి అంటే ఎఫ్ ఏ సి తాసిల్దార్ లు చుట్టపు చుట్టాలుగా వచ్చి పోయేవారని అందులో కనీసం కుల ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వకుండా విద్యార్థులు నిరుద్యోగులు రైతులు ఎంతో ఇబ్బంది పడాల్సి వచ్చింది, అటువంటి తరుణంలో కూటమి ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చొరవతో రెగ్యులర్ తాసిల్దార్ బి హనుమంతును నియమించడంతో రెండు నెలలకే అతని సత్తా చాటి ప్రజల నుంచి రైతుల నుంచి నాయకుల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి చక్కటి విధులు నిర్వహించడంతో ఇలాంటి ఉత్తమ తాసిల్దార్ గా ఎంపిక కావడం ప్రజల్లో వర్గాల్లో సంతోషం వ్యక్తం అయింది.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటేలో... గోరంట్ల విద్యార్థుల ప్రతిభ.



**గోరంట్ల ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** కర్ణాటక రాష్ట్రం గౌరి బిదనూర్ సెయింట్ ఆన్స స్కూల్ ఆవరణలో జరిగిన 8 వ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో గోరంట్ల కు చెందిన గోన్సిరో కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని కటా విభాగం లో ప్రథమ బహుమతులుపూర్వజ్, మాధవి,రూప శ్రీ,,లాస్య శ్రీ, శ్రవణ్,ఖాద్రి చౌదరి,ఓం స్వరూప్,తనూష పూర్ణ శ్రీ,,హస్విక,కుందన శ్రీ, లు పొందగాతమోజ్ఞ, ప్రేమ్ నిహాల్, తన్విష్, శశాంక్, తరుణ్, రిషిత, అయాన్ ,రిషి కిరణ్, సమర్ , ద్వితీయ బహుమతులు, తపస్వీ,హన్విక,సూర్య, యధిష్టర్, సెహన్షా, ప్రవస్థి లు తృతీయ బహుమతిలు పొందారు కుమితే( స్పారింగ్) లో సూర్య తేజ్,కుందన, హస్విక లు ప్రథమ బహుమతి పొందగా, ద్వితీయ బహుమతి తమోజ్ఞ, తన్విష్, శశాంక్, పూర్వజ్, సెహన్షా , రిషి కిరణ్, ,కౌశల్, ,లాస్య శ్రీ,రోహన్ చౌదరి,నహియన్ లు పొందగా ప్రవస్థి,శ్రవణ్,వీక్ష శాన్వి,ఆహిల్ ,జ్ఞాన కృతి కీర్తి,హన్విక,రూపశ్రీ,హృదిత్య రిషి యోగ్ , ఖాద్రి చౌదరి,,ఓం స్వరూప్ , సమర్, తరుణ్, ,రిషిత, ప్రేమ్ నిహాల్ యుధిష్టర్, తపస్వీ, మాధవి తనూష పూర్ణశ్రీ లు తృతీయ బహుమతి రైఫిల్ షూటింగ్ లో ప్రథమ స్థానంలో శశాంక్, మోహిత్ పటేల్, ద్వితీయ స్థానంలో సూర్య తేజ్, సమర్, తృతీయ స్థానంలో తన్విష్ ,యుదిస్టర్ , నిలిచారని విజయం సాధించిన విద్యార్థులను , వారికి ట్రైనింగ్ ఇచ్చిన కరాటే మాస్టర్ రాజేష్ కుమార్ ని, ఇన్ స్ట్రక్టర్స్ ఆరీఫ,తోరణ దీక్ష, విష్ణుప్రియ,వెన్య సౌపర్ణిక లను ఎస్వీవీఎం డిగ్రీ కళాశాల యాజమాన్యం తో పాటుగా ప్రిన్సిపాల్ భక్తవత్సలం గారు ప్రత్యేకంగా అభినందించారని నిర్వాహకులు త్రివిక్రమ్, శ్రీదేవి లు తెలిపారు

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ధర్మవరం రూరల్ ఆగస్టు 16 సీమవార్త సాయంకాలం :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి అనంతపుర రెడ్‌క్రాస్ సోసైటీ, రక్తబంధం ట్రస్ట్ మరియు సంస్కృతిక మండలి వారు సహాయ సహకారాలు అందచేశారు.30 మంది దాతలు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.జయసింహ ఎ.జి.కె నరేంద్ర రెడ్డి,ఇ.చంద్రుశేఖర్, కె.పెద్దారెడ్డి, ప్రసన్న కుమార్, సోలిగాళ్ల వెంకటేష్, మనోహర్ గుప్తా, కే.రమేష్ బాబు, డి.నాగభూషణం, బోనాల శివయ్య, హరినాథ్, వై సుదర్శన్ గుప్తా,జి. కొండయ్య, జె. సురేష్,కే.శ్రీనివాస్ రెడ్డి, బుగ్గ ప్రేమ సాయి, డాక్టర్ రాఘవేంద్ర బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డిప్యూటీ తహసిల్దార్



**మడకశిర ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తున్న లక్ష్మీనరసింహ శనివారం పుట్టపర్తిలో మంత్రి సవితమ్మ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో తాను చేసిన పనులకు గుర్తించి జిల్లా కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని దానిలోని భాగంగానే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుట్టపర్తిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు అందుకోవడం జరిగింది. డిప్యూటీ తహసిల్దారుగా అవార్డు పొందడం పట్ల మండలంలోని డీలర్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు





**యాడికి ఆగష్టు 16 సీమ వార్త సాయంకాలం** నేడు గుత్తి పట్టణంలోని సునామ జకని అమ్మవారు కల్యాణ మండపం నందు జానకి రామయ్య ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్‌సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మేంబర్ బొంబాయి రమేష్ మాజీ ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ బొంబాయి రమేష్ నాయుడు కుమారుడు బొంబాయి ఉపేంద్ర నాయుడు,ఎంపీటీసీ సభ్యులు గొడ్డుమర్రి రామ్మోహన్,అవుకు నాగరాజు,తదితరులు

## తోటి జన సైనికునికి... "తొట్ల" సాయం

**.....జనసైనికుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం.**

**.... మానవత్వం చాటుకున్న తొట్ల గంగాధర్.**



**పుట్టపర్తి ఆగస్టు 16 సీమ వార్త సాయంత్రం.** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏనుములపల్లికి చెందిన జనసేన పార్టీ నాయకులు చింతా భాస్కర్ తీవ్ర అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు రాత్రి మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని నింపి వారికి రూ.10,000 లను అందించిన జనసేన పార్టీ నాయకులు తొట్ల గంగాధర్. అంతే కాకుండా మృతుని కుమార్తెలకి చదువులకు కూడా తన వంతు సహాయం చేస్తానని మృతుని భార్యకు తెలియజేసి, కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు, నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన కార్యకర్తలకి అందుబాటులో ఉంటూ, ఏ కార్యకర్తకి కష్టం వచ్చినా తోడుగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కరుణాకర్, అయ్యా ఉమాపతి, సాయి సంతోష్, బండ్ల వెంకటేష్, అయ్యా నవీన్ కుమార్, మరియు ఎనుములపల్లి జనసేన నాయకులు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఉత్తమ అవార్డు

**మంత్రి సవితమ్మ చేతుల మీదుగా స్వీకరణ**



**ఓబులదేవరచెరువు (ఆగస్టు16)సీమవార్త సాయంకాలం:** పోలీస్ విధుల్లో ప్రతిభ చూపినందుకు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఓబులదేవర చెరువు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లోకేశ్వరప్ప ఉత్తమ అవార్డు అందుకున్నారు.ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంత్రి సవితమ్మ,కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్ చేతులమీదుగా లోకేశ్వరప్ప అవార్డు తీసుకున్నారు. ఈశ్వరప్పకు ఉత్తమ పోలీస్ అవార్డు రావడం పట్ల తోటి ఉద్యోగులు, స్థానికులు,స్నేహితులు ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ... భవిష్యత్తు విధుల్లో మరింత ప్రతిభ చూపి మరిన్ని అవార్డులు, రివార్డులు పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881